ప్రభాత గమనం
తెలుగు దినపత్రికలో పనిచేయడానికి
ఆసక్తి కలవారికి ఆహ్వానము.
వివరాలకు సంప్రదించండి : 7780470374
మహబూబాబాద్ జిల్లాలో ఖాళీలు :

| | | | |
|---|---|---|---|
| కొత్తగూడ | గార్ల / కురవి | దంతాలపల్లి | పెద్దవంగర |
| గంగారం | బయ్యారం | చిన్నగూడూరు | నెల్లికుదురు |
| కేసముద్రం | మరిపెడ | నర్సింహులపేట | ఇనుగుర్తి |


TELTEL/2022/83842
PRABHATA GAMANAM
ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక
మంగళవారం 17, మార్చి 2026 | వరంగల్ | సంపుటి :04 | సంచిక :182 | పేజీలు :4 | వెల. 3/-

## మున్సిపాలిటీగా మారినా బస్టాండ్ రాత మారలే..




నిరుపయోగంగా పాత బస్టాండ్.

# బస్టాండ్ లేక ఇబ్బందులు

- మున్సిపాలిటీగా మారినా మారని రాత
- మరుగుదొడ్లు లేక ఇబ్బందులు
- ఆర్టీసీ సిబ్బందికీ తప్పని తిప్పలు
- నూతన బస్టాండ్ ను వెంటనే నిర్మించాలని మండల ప్రజల డిమాండ్

## కేసముద్రం వాసులకు ఎన్నాళ్లీ తిప్పలు?

పేరుగొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మారింది కేసముద్రం మండల కేంద్రం పరిస్థితి. మండల కేంద్రంలో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. మండల కేంద్రంలో బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. నిలువ నీడ లేక దుకాణాల మాటున ఉండాల్సిన పరిస్థితి. మౌలిక సదుపాయాలు కల్పించడంలో అటు పాలకులు, ఇటు అధికారులు విఫలమయ్యారు. దీంతో ప్రజల పరిస్థితి అధ్వానంగా మారింది. కేసముద్రం మండలం పేరుకే పెద్ద వ్యవసాయ మార్కెట్ కేంద్రం.ఇటీవలి కాలంలో మున్సిపాలిటీ గా కేసముద్రం మున్సిపాలిటీ అవతరించింది.కేసముద్రం మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు బస్టాండ్ లేక నీడ కరువైంది. దీంతో బస్సుల కోసం దుకాణాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజలకు కనీస అవసరాలు సమకూర్చలేని దుస్థితిలో కేసముద్రం మండలం ఉంది అనడంలో అతిశయోక్తి లేదు. వివిధ పనుల నిమిత్తం వివిధ ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి వచ్చేవారికి మౌలిక వసతులు అందని ద్రాక్షగా మారింది. దాహం వేస్తే గుక్కెడు నీళ్లు కూడా ఉచితంగా దొరకని పరిస్థితి. చివరికి ఒకటి వచ్చినా, రెండు వచ్చినా అవస్థలు పడాల్సిందే. మౌలిక వసతుల కల్పనలో మున్సిపాలిటీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఆదివారం వారాంతపు సంత ఉండటంతో ఎక్కువమంది రాకపోకలు సాగిస్తుంటారు. తహసీల్దార్, పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయాలకు మండలంలోని ప్రజలు నిత్యం పలు పనుల కోసం వస్తుంటారు. సరైన బస్టాండ్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు..

— హైదరాబాద్, ప్రభాత గమనం

## ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత ఏదీ?



- వంద రోజులు దాటినా అందని ఆరు గ్యారంటీలు
- మొదటి కేబినెట్‌లోనే చట్టబద్ధత అన్న హామీ ఏమైంది?
- రైతుబంధు ఆపి.. 'రాహుల్ బంధు' చేస్తున్నారా?: కేటీఆర్ ఎద్దేవా
- అంబేడ్కర్ అభయహస్తం కింద రూ. 12 లక్షలు ఏవీ?
- రైతన్నకు వెన్నుపోటుపై సభలో ఎండగడతామని హెచ్చరిక

## గాంధీభవన్ కు తరలిస్తాం



- బతుకమ్మ లేని విగ్రహం తెలంగాణ ఆత్మకు ప్రతిరూపం కాదు
- అధికారంలోకి రాగానే గాంధీభవన్‌కు తరలిస్తామని వెల్లడి
- తెలంగాణ చరిత్రను రూపుమాపే దుస్సాహసం చేస్తున్న రేవంత్ రెడ్డి
- సంస్కృతిని అవమానిస్తే సహించేది లేదని హెచ్చరిక
- అసెంబ్లీలో తెలంగాణ తల్లి విగ్రహంపై కవిత ఆగ్రహం

## రేవంత్ చేతగానితనంతో ఏపీ జలదోపిడీ

- బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు



- తెలంగాణ జల ప్రయోజనాలను చంద్రబాబుకు తాకట్టు
- కృష్ణా తర్వాత ఇప్పుడు గోదావరిపై ఏపీ కన్ను..
- నివేదికలు వచ్చినా రేవంత్ ప్రభుత్వం మొద్దునిద్ర పోతోంది: హరీశ్‌రావు
- అసెంబ్లీ పనిదినాలను ఈ నెల 31 వరకు పెంచాల్సిందే!

మంగళ వారం
17.03.2026
www.prabhatagamanam.com
ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక




# బస్టాండ్ లేక అవస్థలు..

- ముని్సపాలిటీగా మారినా మారని రాత
- మరుగుదొడ్లు లేక ఇబ్బందులు
- ఆర్టీసీ సిబ్బందికీ తప్పని తిప్పలు
- నూతన బస్టాండ్ ను వెంటనే నిర్మించాలని మండల ప్రజల డిమాండ్

## ఎన్నాళ్లీ తిప్పలు?

హైదరాబాద్, మార్చి 16(ప్రభాత గమనం): పేరుగొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మారింది కేసముద్రం మండల కేంద్రం పరిస్థితి. మండల కేంద్రంలో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. మండల కేంద్రంలో బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. నిలువ నీడ లేక దుకాణాల మాటున ఉండాల్సిన పరిస్థితి. మౌలిక సదుపాయాలు కల్పించడంలో అటు పాలకులు, ఇటు అధికారులు విఫలమయ్యారు. దీంతో ప్రజల పరిస్థితి అధ్వానంగా మారింది.

### పేరుకే పెద్ద మండలం

కేసముద్రం మండలం పేరుకే పెద్ద వ్యవసాయ మార్కెట్ కేంద్రం.ఇటీవలి కాలంలో మున్సిపాలిటీ గా కేసముద్రం మున్సిపాలిటీ అవతరించింది.కేసముద్రం మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు బస్టాండ్ లేక నీడ కరువైంది. దీంతో బస్సుల కోసం దుకాణాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజలకు కనీస అవసరాలు సమకూర్చలేని దుస్థితిలో కేసముద్రం మండలం ఉంది అనడంలో అతిశయోక్తి లేదు. వివిధ పనుల నిమిత్తం వివిధ ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి వచ్చేవారికి మౌలిక వసతులు అందని ద్రాక్షగా మారింది. దాహం వేస్తే గుక్కెడు నీళ్లు కూడా ఉచితంగా దొరకని పరిస్థితి. చివరికి ఒకటి వచ్చినా, రెండు వచ్చినా అవస్థలు పడాల్సిందే. మౌలిక వసతుల కల్పనలో మున్సిపాలిటీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఆదివారం వారాంతపు సంత ఉండటంతో ఎక్కువ మంది రాకపోకలు సాగిస్తుంటారు. తహసీల్దార్, పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయాలకు మండలంలోని ప్రజలు నిత్యం పలు పనుల కోసం వస్తుంటారు.

### ఆర్టీసీ సిబ్బందికి తప్పని తిప్పలు

వరంగల్, మహబూబాబాద్, నెక్కొండ డిపోలకు కేసముద్రం మీదుగా పలు ప్రాంతాలకు బస్సులు వెళ్తుండటంతో బస్సు డ్రైవర్లు, కండక్టర్లు మూత్రశాల లేక తీవ్రఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే మహిళా అధికారులు కూడా ఉదయం, సాయంత్రం సమయంలో బస్సుల కోసం వేసి చూస్తే ప్రదేశాల్లో టాయిలెట్స్ అవస్థలు పడుతున్నారు. కేసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలకు వచ్చే విద్యార్థులు ప్రయాణికులు ఈ ప్రభుత్వ మరుగుదొడ్లు లేకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. కేసముద్రం మండల కేంద్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే నాయకులు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కేసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వ మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

### మరుగుదొడ్లు లేక ఇబ్బందులు..

**రజిత, ప్రభుత్వ ఉద్యోగురాలు**

మండల కేంద్రంలో మౌలిక వసతులు లేక పలు ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా మహిళలు మరుగుదొడ్లు లేకపోవడం వల్ల తీవ్రంగా మానసిక ఆవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మండల కేంద్రంలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలి.

### బస్టాండ్ నిర్మాణం చేపట్టాలి..

**డీఎస్‌ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రవణ్**



పేరుకే మండల కేంద్రమైన పనుల నిమిత్తం కేసముద్రం మండలానికి వచ్చే ప్రజలకు కనీసం నిలవడానికి నిలువ నీడ కరువైంది. మండలకేంద్రంలో బస్టాండ్ నిర్మాణం చేపట్టాలి. పాఠశాలలకు కళాశాలకు వచ్చే విద్యార్థులు బస్టాండ్ లేకపోవడంతో షాపుల ముందు నిలబడుతూ ఇబ్బందులకు గురవుతున్నారు.

---

# ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత ఏదీ?

### : - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్ (ప్రభాత గమనం): అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ శాసనసభ పక్షం అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, ఆరు గ్యారంటీల అమలుపై నిరసన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన రేవంత్ సర్కార్, ఇప్పటి వరకు ఆ దిశగా అడుగులు వేయలేదని విమర్శించారు. రైతులకు అందాల్సిన రైతుబంధు నిధులను నిలిపివేసి, రాహుల్ గాంధీకి వెయ్యి కోట్లు పంపుతున్నారని ఆరోపించారు. "రాహుల్ బంధు కాదు.. రైతుబంధు వేయండి" అని ఆయన ఎద్దేవా చేశారు. ఎస్సీ, ఎస్టీలకు అంబేద్కర్ అభయహస్తం కింద ఇస్తామన్న రూ. 12 లక్షల హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతన్నలకు వెన్నుపోటు పొడుస్తున్న కాంగ్రెస్ తీరును సభలో గట్టిగా నిలదీస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహాన్ని గాంధీభవన్ కు తరలిస్తాం

### : జాగృతి అధ్యక్షురాలు కవిత



హైదరాబాద్ (ప్రభాత గమనం): అసెంబ్లీ ప్రాంగణంలో ప్రతిష్టించిన తెలంగాణ తల్లి విగ్రహంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని సగౌరవంగా గాంధీభవన్‌కు తరలిస్తామని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో లేని రేవంత్‌రెడ్డి, ఇప్పుడు ఆ చరిత్రను రూపుమాపే దుస్సాహసం చేస్తున్నారని ఆమె విమర్శించారు. శాసనసభ ప్రాంగణంలో గవర్నర్ ఆవిష్కరించిన విగ్రహం తెలంగాణ ఆత్మకు ప్రతిరూపం కాదని, బతుకమ్మ లేకుండా ఉన్న విగ్రహాన్ని తెలంగాణ తల్లిగా అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. చరిత్ర నిర్మాణంలో పాల్గొనని వారు చరిత్రను చెరిపివేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ సంస్కృతిని, ఆత్మను అవమానించేలా ఉన్న ఈ విగ్రహం విషయంలో వెనక్కి తగ్గేదే లేదని కవిత స్పష్టం చేశారు.

# రేవంత్ సర్కారు చేతగానితనంతో ఏపీ జలదోపిడీ

### - బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు



ప్రభాత గమనం, హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. ఏపీ సీఎం చంద్రబాబుకు రేవంత్ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిందా? అని ప్రశ్నించారు. గోదావరి జలాలపై ఏపీ వేస్తున్న స్కెచ్‌పై నెల రోజులుగా నివేదికలు వచ్చినా ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. అసెంబ్లీ సమావేశాల పనిదినాలను ఈ నెల 31 వరకు పెంచాలని డిమాండ్ చేశారు. సభలో విపక్షాల గొంతు నొక్కుతున్నారని, 19 కీలక అంశాలపై చర్చ చేపట్టాలని కోరారు. బీఏసీ నిర్ణయాలను పాటించకపోతే భవిష్యత్తులో ఆ సమావేశాలను బహిష్కరిస్తామని స్పష్టం చేశారు.



# ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

- భూసమస్యల పరిష్కారానికి తహసీల్దార్లకు ఆదేశాలు
- ప్రతి కార్యాలయంలో పెండింగ్ ఫైల్లు వెంటనే క్లియర్ చేయాలి
- కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

మహబూబాబాద్ మార్చి 16(ప్రభాత గమనం): సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా వ్యాప్తంగా ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి కచ్చితంగా సమాధానం ఇస్తూ తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెండింగ్ ఫైళ్ళ పరిష్కారం, కార్యాలయాల పరిశుభ్రత తదితర అంశాలను కచ్చితంగా అమలుపరచాలని, పరిష్కరించిన ఫైళ్ళ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని అన్ని ప్రభుత్వ ప్రధాన కార్యాలయాల అధికారులు, క్షేత్రస్థాయి మండల అధికారులకు సూచించారు. సీనియర్ సిటిజన్స్, భూ సంబంధిత, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, వ్యవసాయం, ఇరిగేషన్, దివ్యాంగుల పెన్షన్, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు, తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి నివేదిక సమర్పించాలన్నారు. మండల ప్రధాన కార్యాస్థానం నుండి గూగుల్ మీట్ ద్వారా సంబంధిత ఇనుగుర్తి, గార్ల, డోర్నకల్, కేసముద్రం, చిన్న గూడూరు, తహసిల్దార్లతో భూ సమస్య పరిష్కారం చేయుటకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సోమవారం దంతాలపల్లి మండలం తూర్పు తండ గ్రామ పంచాయతీ కి చెందిన గుగులోతు నాగమణి తనకు చెందిన భూమిని నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వగా భవన నిర్మాణానికి మంజూరి ఉత్తర్వులు ఇవ్వగా ఇప్పుడు కొత్తగా ఎన్నికైన పాలక వర్గం అట్టి భవన నిర్మాణం మరొక స్థలంలో నిర్మించుచున్నారని, ఇట్టి విషయంలో హైకోర్ట్ వారిని సంప్రదించామని, విచారణ చేసి హైకోర్టు నుండి తీర్పు వెలువడే వరకు అట్టి గ్రామ పంచాయతీ భవనానికి నిధులు మంజూరు చేయకుండా నిలుపుదల చేయమని కోరారు.

డోర్నకల్ మండల కేంద్రంలోని యాదవ నగర్ కు చెందిన బొల్లం విజయ తన పేరు మీద మహబూబాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న తన ఇంటి పట్టా భూమిని గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేసారని అక్రమంగా కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని పరిశీలించి తమ స్థలాన్ని తమకు ఇప్పించాలని కోరారు.నెల్లికుదురు మండలం శ్రీరాం నగర్ గ్రామం శివారు వెంకటాపూరు కు చెందిన బుర్ర కర్ణాకర్ తాను దివ్యాంగుడినని వికలాంగుల స్కూటి ఇప్పించగలరని కోరారు.కురవి మండల కేంద్రానికి చెందిన నిమ్మల భిక్షం తనకు ఉన్న సర్వే నెంబర్ లో గల భూమి రోడ్డు అని చూపిస్తుందని దానిని సరిచేసి వ్యవసాయ భూమిగా మార్చి పట్టా పాసు పుస్తకము ఇప్పించగలరని కోరారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి లో వివిధ శాఖలకు సంబంధించి ( 156 ) వచ్చిన దరఖాస్తులకు సంబందిత అధికారులకు పరిష్కారానికి ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని జిల్లాల కార్యాలయ అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, దామోదర్ పాల్గొన్నారు.



# గ్యాస్ ధరలను తగ్గించాలి

కేసముద్రం మార్చి 16(ప్రభాత గమనం):
కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో సిపిఐ రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం అధిక ధరను అదుపు చేయాల్సింది పోయి గ్యాస్, పెట్రోల్,డీజిల్ ధరలను విపరీతంగా పెంచుతుందని విమర్శించారు. ఒక్క శాతం ఉన్న ధనవంతుల కోసం బీజేపీ ప్రభుత్వం పాటుపడుతూ వారికి అనేక రకాల రాయితీలుస్తూ పేద ప్రజలపై మాత్రం అధిక భారాన్ని మోపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ దేశంపై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ముకుమ్మడిగా దాడి చేయడం వలన సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడుతుందన్నారు. యుద్ధం వలన ఇరాన్ లోని చమురు, గ్యాస్ పేద ప్రజలకు అందడం లేదని, దీంతో వంట నూనెలు, పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పినట్టు చేస్తూ సామాన్య ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల సామాన్య ప్రజలకు గ్యాస్ అందుబాటులో లేకుండా పోయి చివరికి కట్టెల పొయ్యి దిక్కు అయ్యే అవకాశం ఉందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వడ్డెబోయిన లక్ష్మీనరసయ్య, రాజబోయిన శ్రీను, రాజు, నగేష్, బిచ్చు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ లకు గుర్తింపు లేదు

- కొండ సురేష్ ముదిరాజ్



కేసముద్రం మార్చి 16(ప్రభాత గమనం)
కేసముద్రం మున్సిపాలిటీలో ముదిరాజులకు సరైన గుర్తింపు లేదని కొండ సురేష్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నాడు పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు.. కేసముద్రం మున్సిపాలిటీలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ లకు రాజకీయంగా గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో ముదిరాజ్ లకు ఎక్కడ రిజర్వేషన్ కల్పించలేదని తెలిపారు. ముదిరాజ్ లంటే ఎందుకు చిన్న చూపని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ముదిరాజులకు ప్రత్యేకమైన సుముచిత స్థానం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# టీకా ప్రాముఖ్యతపై అవగాహన అవసరం

## జాతీయ టీకా దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్ఓ సూచనలు

మహబూబాబాద్, మార్చి 16 (ప్రభాతగమనం): జాతీయ టీకా దినోత్సవం సందర్భంగా వ్యాక్సిన్ ద్వారా నివారించగల వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచడం ఎంతో ముఖ్యమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి Ravi Rathod తెలిపారు. టీకా కార్యక్రమం ద్వారా పిల్లలు, తల్లులు మరియు ఇతరులను అనేక ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షించవచ్చని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. వ్యాధి నిరోధక టీకాలు మాతృ, శిశు మరణాలను గణనీయంగా తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. రోగనిరోధక శక్తి పెంపు ఆధునిక వైద్యంలో అత్యంత ప్రభావవంతమైన సాధనమని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా టీకా కార్యక్రమాల వల్ల 1980లో మశూచి నిర్మూలన సాధ్యమైందని, ఒకప్పుడు వేలాది మంది పిల్లలకు పక్షవాతం కలిగించిన పోలియో ప్రస్తుతం నిర్మూలన అంచుకు చేరుకుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సకాలంలో టీకాలు వేయడం ద్వారా సమాజాన్ని వ్యాధుల నుంచి రక్షించవచ్చని చెప్పారు. యూనివర్సల్ ఇమ్యునైజేషన్



కార్యక్రమంతో పాటు తల్లిపాల ప్రాధాన్యత, ఆరు నెలల వరకు శిశువుకు తల్లి పాలు మాత్రమే ఇవ్వడం, ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరగడం, పౌష్టికాహారం, పారిశుధ్యంపై దృష్టి పెట్టడం ద్వారా ప్రజారోగ్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని సూచించారు.

# నల్లబ్యాడ్జీలతో బీఆర్ఎస్ నిరసన

ప్రభాత గమనం, హైదరాబాద్: అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల బ్యాడ్జీలు ధరించి సభలో నిరసన వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగమంతా కాంగ్రెస్ పాలకుల గొప్ప లు చెప్పడం తప్ప ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందో ఎక్కడా చెప్పలేదని మండిపడ్డారు. మాజీమంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, సంజయ్‌కుమార్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి సుమారు గంటపాటు తమ సీటు వద్దే నిలబడి ప్రతి అంశాన్ని వింటూ నిరసన తెలిపారు.

# అంగన్వాడీల అరెస్టులు అప్రజాస్వామికం

గార్ల మార్చి 16(ప్రభాత గమనం):
ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎన్ పి- 2020 చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తీర్మానం చేయాలని , రాష్ట్రంలో తెచ్చిన 2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలనే డిమాండ్ తో మార్చి 16న ఛలో హైదరాబాద్ కు బయలుదేరుతున్న అంగన్వాడీ యూనియన్ నాయకులు,కార్యకర్తలను ఎస్ ఐ బి. సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీస్ లు సోమవారం తెల్లవారుజామునా ముందస్తు అరెస్ట్ లు చేశారు. పోలీస్ స్టేషన్ లో పోలీస్ ల అదుపులో ఉన్న అంగన్వాడీ యూనియన్ నాయకులను సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కందునూరి శ్రీనివాస్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ పిఎంశ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే కొనసాగించడం ద్వారా ఐసిడిఎస్ రక్షణతో పాటు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల కు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18 వేల రూ, ల వేతనాలు తక్షణమే అమలు చేసి, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అంగనవాడిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆందోళన చేస్తున్న వారిపై నిర్బంధాన్ని కొనసాగించే విధంగా ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామికం అన్నారు. పోలీసుల అదుపులో ఉన్న వారిలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు



భూక్య.నిలాదేవి, బాదావత్ కృష్ణకుమారి, వి సుజాత,జి. సరిత,ఐ భారతి, కోటమ్మ, రోజా రమణి, ఉపేంద్ర కనకతారా, అనసూర్య,వి. రుక్కమ్మ, తదితరులు ఉన్నారు

ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక





# అంగన్వాడీల అరెస్టులు అక్రమం

- సమస్యలు తక్షణమే పరిష్కరించాలి
- బడ్జెట్ నిధులు కేటాయించాలి: సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజు
- ఇనుగుర్తిలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

ఇనుగుర్తి/కేసముద్రం (ప్రభాత గమనం): అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 'చలో హైదరాబాద్'కు బయలుదేరిన అంగన్వాడీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం ఇనుగుర్తిలో ధర్నా చేపట్టారు. మండల కేంద్రంలోని చిన్న బస్టాండ్ సెంటర్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలతో వెట్టిచాకిరీ చేయించుకుంటూ, చాలీ చాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్నాయని విమర్శించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య బాగోగులు చూస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అంగన్వాడీలు కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తుచేశారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే అంగన్వాడీల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు, కనీస వేతనం నెలకు రూ. 26,000 చెల్లించాలన్నారు. రూ. 25 లక్షల బీమా సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పీఎఫ్ , ఈఎస్ఐ సదుపాయాలు కల్పించి పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.లక్ష్మి, పద్మజ, దార్ల భాగ్యలక్ష్మి, పుల్ల సమ్మక్క పాల్గొన్నారు.

## కేసముద్రంలో నిరసన

అంగన్వాడీల అక్రమ అరెస్టులు నిరసిస్తూ సోమవారం కేసముద్రం మున్సిపాలిటీలోని మహాత్మ జ్యోతిరావు పూలే సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్ మాట్లాడుతూ..గత 35 సంవత్సరాల నుండి చాలీ చాలని వేతనాలతో కుటుంబాన్ని పోషించుకుంటు, ఉద్యోగాలు నిర్వహిస్తూ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామాల్లోని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు,చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించడంలో ముఖ్య భూమిక పోషిస్తూ ఆరోగ్య సంరక్షణ కోసం పిల్లల ఎదుగుదల కోసం పాటుపడుతున్న అంగన్వాడీలను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేము అధికారంలోకి వస్తే అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తూ ఉద్యోగ భద్రత కల్పిస్తూ నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు జరిగే అసెంబ్లీ సమావేశాల్లో అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ కనీస వేతన నెలకు రూ.26 వేల రూపాయలు ఇవ్వాలని బీమా సౌకర్యం 25 లక్షలు కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ అయినవారికి తక్షణమే రిటర్మెంట్స్ బెనిఫిట్స్ చెల్లించాలని రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి సెంటర్లో ఖాళీగా ఉన్న చోట ఉద్యోగాలు భర్తీ చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా ఉద్యమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో లలిత,నిర్మల,రాజమణి, లలిత,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# మాంటిస్సోరిలో స్వయం పాలన

నెక్కొండ మార్చి 16(ప్రభాత గమనం) : నెక్కొండ మండల కేంద్రంలోని మాంటిస్సోరి హై స్కూల్లో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు సోమవారం సెల్ఫ్ గవర్నమెంట్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ కొత్త మధుకర్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒక రోజు పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు కార్యాలయ సిబ్బంది పాత్రలను స్వయంగా నిర్వహిస్తూ పాఠశాల వ్యవహారాలను నిర్వహించారు. తరగతులను బోధించడం, పాఠశాలలో క్రమశిక్షణను పాటింపజేయడం, పాఠశాల నిర్వహణలో భాగస్వామ్యం కావడం వంటి బాధ్యతలను చేపట్టి విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కొత్త మధుకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వం, బాధ్యతాభావం, సమన్వయం వంటి గుణాలను పెంపొందించేందుకు సెల్ఫ్ గవర్నమెంట్ డే వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల కరస్పాండెంట్ తాటిపర్తి అంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే మంచి నాయకులుగా ఎదగాలంటే చదువుతో పాటు బాధ్యతలను నిర్వహించే సామర్థ్యాన్ని కూడా పెంపొందించుకోవాలని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ డాక్టర్ ఆర్. ఆనంద రావు, డీఈఓ బి. మన్సిక్, ఎంఈఓ జె. హర్షవర్ధన్, ప్రిన్సిపాల్ జీ. ఆదిత్యతో పాటు ఉపాధ్యాయులు సహస్ర, శంశీర్, గౌతమ్, సిదీప్, ఈశ్వర్, విహాన్ ఆదిత్య, జహనవి, సౌమ్య, శైవల్ రెడ్డి, శైలేష్ రెడ్డి, రాంచరణ్ తదితరులు పాల్గొని విద్యార్థులకు పాఠాలు బోధించి ఆనందం వ్యక్తం చేశారు.

# పండుగ వేళ తీరిన నీటి గోస..

- సర్పంచ్ చొరవతో దుర్గమ్మ గుడి వద్ద బోరుబావి
- సర్పంచ్ మీటూ నాయక్ కు గ్రామస్తుల కృతజ్ఞతలు

ఇనుగుర్తి, మార్చి 16, (ప్రభాత గమనం): రాముతండా గ్రామ పంచాయతీ పరిధిలోని పాన్య తండాలో కొలువై ఉన్న దుర్గమ్మ దేవాలయం వద్ద నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. త్వరలో అమ్మవారి పండుగ జరగనున్న నేపథ్యంలో, గుడి వద్ద కనీస నీటి సౌకర్యం లేకపోవడంతో తండా వాసులు, భక్తులు తీవ్ర ఆందోళన చెందారు. పండుగకు వచ్చే భక్తుల అవసరాలకు నీటి కొరత అడ్డంకిగా మారుతుందని భావించిన గ్రామస్తులు, ఈ సమస్యను సర్పంచ్ మీటూ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి పండుగ వేళ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే సదుద్దేశంతో, సోమవారం నాడు దేవాలయ ప్రాంగణంలో తన సొంత చొరవతో నూతన బోరుబావిని వేయించారు. అనంతరం గ్రామస్థుల సమక్షంలో సర్పంచ్ స్వయంగా కొబ్బరికాయ కొట్టి బోరును ప్రారంభించారు. పండుగకు ముందే నీటి కష్టాలు తీర్చిన సర్పంచ్ కు తండా వాసులు, ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు స్థానిక వార్డు సభ్యులు బానోత్ కవిత రమేష్, గ్రామ ప్రముఖులు బానోత్ వీరు నాయక్, లావుడ్యా లాలోజి, ధరావత్ వీరన్న తదితర గ్రామస్థులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తా..

- డీఎల్పీఓ స్వరూప

కేసముద్రం మార్చి 16(ప్రభాత గమనం): కేసముద్రం మండలం బిచ్చనాయక్ తండా గ్రామ పంచాయతీలో సోమవారం డీఎల్పీఓ స్వరూప విచారణ చేపట్టారు.ఇటీవల బిచ్చానాయక్ తండా గ్రామ సర్పంచ్, కార్యదర్శి ఒకరిపై ఒకరు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసుకున్నారు. ఈ విషయమై డీఎల్పీఓ సోమవారం విచారణకు వచ్చారు. రెండు సంవత్సరాల ప్రత్యేక అధికారుల పాలనలో జరిగిన పనుల ఖర్చులపై కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. జరిగిన పనులకు సంబంధించిన రికార్డులను కార్యదర్శి నాగార్జున వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. రికార్డులను పునః పరిశీలించి నివేదికను పైఅధికారులకు అందజేయనున్నట్లు డీఎల్పీఓ తెలిపారు.




Published and Owned by Pitta Sreekanth at .H NO 1-7-883/6/101 VIVEKANANDA COLONY HUNTER ROAD HANUMAKONDA, WARANGAL URBAN, TELANGANA, 506001 Editor. P. Ravichandra